గ్రహస్థితి:

మేషంలో సూర్య, కేతువులు; తులలో గురు, రాహువులు; ధనుస్సులో శని; కుంభంలో కుజుడు; మీనంలో శుక్రుడు; బుధుడు 9 వ తేదీ సాయంత్రం వరకు మీనంలో, తరువాత మేషంలో; చంద్రుడు వృశ్చిక ధనుర్మకరాలలో.

* * * *

బంగారు ధర 5, 6 తేదీలలో అగ్గివుంది, 7, 9, 10 తేదీలలో పెరుగుతుంది.

వెండివగైరా నూనె ధరలు 4, 5, 7, 9, 10 తేదీలలో తేజీలో వుంటుంది.

మేషం: [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం యోగప్రదంగా వుంటుంది. విలువగల వస్త్రాభరణాలు, వస్త్రాలు మొదలయినవి కొంటారు. స్త్రీరాస్తి విషయంలో కూడా ఈ వారం అనుకూలంగా వుంటుంది. కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలత జరిగేటట్లే కనబడుతుంది. అయితే ఒక పరిష్కారానికి రావటంలో ఆలస్యం అవుతుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి ఎచ్చేటట్లు కనబడి, ఏవో పేపీలు అడ్డువస్తవి. ప్రయాణాలు ఎక్కువగానే చేస్తారు గాని ఏమీలు ఒక రూపానికి రావు. 5, 6 తేదీలలో పుణ్యకార్యాలు, ధనాదాయం.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం ఖర్చులు ఎక్కువ. ఆ కారణం వల్లనే ఎంత డబ్బు వస్తున్నా చాలక ఇబ్బంది పడుతూ, అప్పు చెయ్యవలసిన పరిస్థితులు కూడా ఏర్పడుతవి. కుటుంబంలోని వారి అనారోగ్యం మొదలయిన పుత్రదేవాలు కూడా ఈ వారం బాగా చికాకు కలిగిస్తవి. వారం ప్రారంభంలో దొంగతనం మొదలయిన చిక్కులవల్ల ధనహాని కలిగే అవకాశాలున్నవి. జాగ్రత్తగా వుండాలి. వృత్తి, ఉద్యోగాలలో అనుకూలత తక్కువ. శ్రమ బాధ్యతలు పెరుగుతవి. డబ్బు రాబడిలో తగినంత పెంపుదల రాదు. కొత్త బరువులు ఏవీ పైన పెట్టుకొనే కాలం కాదు. వ్యవహార వివాదాలలో ఎదిరివారు రాజీకి వస్తారు. 9, 10 తేదీలలో ప్రయాణాలు, గాయాలు, అనారోగ్యం.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

అన్ని విధాలా బాగుండే కాలం ఇది. ఇతరుల వల్ల రావలసిన డబ్బు, ఆస్తి మొదలయిన వాటి విషయంలో తగాదాలు, కోర్టు వ్యవహారాలు వస్తవేమోనని ఆందోళన కొంత మొదట ఏర్పడినా అంతటి చిక్కు రాకుండానే డబ్బు, ఆస్తి చేతికి వస్తవి. అధికారుల వద్ద నుంచి ప్రోత్సాహకరమైన వార్తలు వింటారు. వ్యవహార సందర్భాలలో అందరివల్ల మంచి పేరు పొందుతారు. ఇతరులకు పుకారం చేస్తారు. ఉద్యోగ వ్యాపారాలలో ఈ వారం గౌరవ, ఆదాయాలు పెరుగుతవి. పుణ్యకార్యాలను గురించి ప్రయాణాలు చేస్తారు. 6, 7 తేదీలలో నౌకర్లవల్ల లాభం, స్త్రీరాస్తి విషయంలో అనుకూలత.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

అనుకొన్నంత ప్రోత్సాహకరంగా కనబడదు. లోలోపల చికాకులు ఎక్కువ. తలపెట్టిన ప్రతి పనికీ ఏవో ఆటంకాలు కనబడుతవి. దీనికి తోడు డబ్బు ఇబ్బంది కూడా ఎక్కువగా వుంటుంది. శుభకార్యాలను గురించి దూరపు ప్రయాణాలు చేస్తారు. స్త్రీరాస్తి అభివృద్ధి ఆలోచనలు కొంత పరకు ఒక దారికి వచ్చినట్లు కనబడుతవి. కొన్ని పేపీ వ్యవహారాలు ఒక విధంగా పరిష్కారానికి వస్తవి. ఉద్యోగ, వ్యాపారాల మార్పులను గురించి ఈ వారం ప్రయత్నించవద్దు. ఆరోగ్యం సరిగా వుండదు. 9, 10 తేదీలలో పిల్లలకుఆరోగ్యం, గాయాలు.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

డబ్బు రాబడి విషయంలో ఈ వారం ఎక్కువ మంచి మార్పులు వస్తవి. గౌరవ మర్యాదలు పెరుగుతవి. లౌకిక వ్యవహార సందర్భాలలో ఈ వారం బాగా జయప్రదంగా వుంటుంది. వ్యవహార నిమిత్తంగా దూరపు ప్రయాణాలు చేస్తారు. కుటుంబంలో శుభ కార్యాలు జరుగుతవి. పెద్ద విలువగల స్త్రీరాస్తి కొనే ప్రయత్నాలలో కావలసిన పెద్ద మొత్తపు డబ్బు కోసం చాలా శ్రమ పడవలసిన వస్తుంది. ఆదాయం వచ్చే వాహనాలు, వ్యాపార స్థానం వంటి వాటిని సమకూర్చుకొంటారు. మనశ్శాంతినిచ్చే మంచి స్నేహితులకు దొరుకుతారు. ఉద్యోగ, వ్యాపారాలలో వృద్ధిగల మార్పు వస్తుంది. 9, 10 తేదీలలో అనారోగ్యం, డబ్బునుగురించి అప్పులతో వివాదాలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం కొంతవరకు ప్రోత్సాహకరమైన మార్పులు వస్తవి. ముఖ్యంగా డబ్బు రాబడి విషయంలో అనుకూలత కనబడుతుంది. గడచిన ఏడెనిమిది వారాలలో కలిసిరాని ప్రయత్నాలు డబ్బు రాబట్టుకొనే విషయంలో—ఈ వారం కలిసి వస్తవి. వ్యాపార వృత్తులలో ప్రయత్నానికి మించిన లాభ పరిణామం కనబడుతుంది. కోర్టు వ్యవహారాలలో ప్రస్తుతం అనుకూలం తక్కువ. అందువల్ల వీలయినంతవరకు ఎదిరివారితో సౌమ్యపద్ధతితో రాజీమార్గంలో నడవడం మంచిది. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనండి. 4, 5, 6 తేదీలలో నష్టకరమైన ఆలోచనలు, ప్రయాణాలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

శుభకార్యాలను గురించి దూరపు ప్రయాణాలు చేస్తారు. ఈ సంబంధంలో అసౌకర్యం ఎక్కువ. అనారోగ్యం చేసేటట్టుగా కూడా కనబడుతున్నది. కొందరు మీతో ఒక దారి వెన్నూ లేని వివాదాలు పెట్టుకొని, మీకు చికాకు కలిగిస్తారు. ఈ వారం ప్రజ్ఞాబలంతో నలుగురు మెచ్చుకొనే మంచి పనులను నిర్వహిస్తారు. ఈ వారం మనశ్శాంతి నీయగల మంచి మిత్రులు దొరుకుతారు. ధైర్యోపేతనా ప్రయత్నాలకు ఈ వారం అనుకూలంగా వుంటుంది. ఉద్యోగ, వ్యాపారాలలో ఈ వారం కొద్ది ఆదాయం, విశేష గౌరవం లభిస్తవి. కోర్టు వ్యవహారాలు పరిష్కారానికి రావు. 4, 5, తేదీలలో విందులు, డబ్బు రాబడి, విజయం.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

శక్తి సామర్థ్యాలను యోచించుకొనకుండా బరువు బాధ్యతలను పైన పెట్టుకొనటంవల్ల ఎంత డబ్బు చేతిలోకి వచ్చినా ఖర్చు అయిపోవటం, తిరిగి ఇంకా అవసరమైన దానిని సమకూర్చుకొనటానికి అనేక శ్రమలుపడటం జరుగుతుంది. మీ ఓర్పుతో శత్రుబాధలను వుపశమింప చేసుకొనగలుగుతారు. ఈ వారం చివర రోజులలో శుభకార్యాలను, ఆ సంబంధమైన ప్రయాణాలను నిర్వహించుతారు. బంధువుల చిక్కుల వ్యవహారాలను సరిదిద్దుతారు. వృత్తిలో శ్రమ ఎక్కువ. ఈ వారం దుబారా ఖర్చులు కొన్ని వచ్చి పడుతవి. 6, 7 తేదీలలో పుణ్యకార్యాలు, అసౌఖ్యం.

ధనుస్సు: [మూల, పూర్వ షాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం గ్రహబలం ఎక్కువ అనుకూలంగా వుంటుంది. ఓర్పుతో, ధైర్యంతో ఈ వారం గొప్ప విజయం సాధించగలుగుతారు. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో ఈ వారం మీ ఆలోచనలు పూర్తిగా నెరవేరుతవి. ఇతరుల కష్టనుఖాలను పైన వేసుకొని సహాయం చేస్తారు. జీవితాన్ని ఒక స్థిమితమైన మార్గాన నడుపుకొనటానికి తగిన ఏర్పాట్లు చేసుకొంటారు. ఈ వారం డబ్బు రాబడిలో కూడా కొంత మెరుగుదల వస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలలో గత వారం కనబడిన చిక్కులు తొలగుతవి. 9, 10 తేదీలలో విందులు, మంచి గోష్ఠి.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

అప్పుల సహాయ సంపత్తులతో నిశ్చింతగా కాలం గడపగలుగుతారు. మీ కష్టనుఖాల బాధ్యతలను మీ మిత్రులే పైన పెట్టుకొంటారు. లౌకిక వ్యవహార సందర్భాలలో కూడా మిత్రులు, అధికారులవల్ల జరగవలసిన సహాయాన్ని సాధించి ఇస్తారు. మీకు పది మందిలో స్థితి, స్థిమితం వుండేటట్లు చేస్తారు. దీనితో మీ మనస్సులో చాలాకాలం నుంచి వుంటున్న కొన్ని హృదయ శల్యాలు తొలగిపోతవి. ముందు కాలం గురించి ధైర్యం ఏర్పడుతుంది. శుభకార్యాల ఆలోచనలు వారాంతంలో ఒక నిర్ణయానికి వస్తవి. ఉద్యోగ, వ్యాపారాలలో అభివృద్ధి కనబడుతుంది. 5, 6 తేదీలలో శుభ, పుణ్యకార్యాలు, డబ్బు సమస్య.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం కూడా గత వారం మాదిరిగానే నిత్రుల సహాయంతో ఓర్పుతో విశేష గౌరవ మర్యాదలు పొందగలుగుతారు. మాట సలుకుబడి పెరుగుతుంది. లౌకిక వ్యవహారాల చిక్కులను గురించి ఇంతవరకు వున్న ఆందోళన తగ్గుతుంది. ధైర్యం వస్తుంది. తీర్థయాత్రల వంటి దూరపు ప్రయాణాల కోసం ఈ వారం ఎంత శ్రమపడినా వుపయోగం తక్కువ. ఈ ఆలోచనలు వచ్చే వారం నెరవేరుతవి. ఈ వారం చివర రోజులలో అనారోగ్యం చేసే సూచన లున్నవి. వృత్తిలో పైకి గౌరవ మర్యాదలు ఎక్కువగానూ ఆదాయ సౌఖ్యాలు తక్కువగానూ కనబడుతవి. 5, 6, 7 తేదీలలో అనవసర ఖర్చులు, అసౌఖ్యం, త్రిప్పట.

మీనం: [పూర్వ భాద్ర 4 వ పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.]

డబ్బు చిక్కు ఎక్కువవుతుంది. స్థిరాస్తి జీనాదేనాలలో కొత్త పేపీలు తలయెత్తే అవకాశాలు వున్నవి. అధికారులవల్ల మాటలలో కనబడినంత అనుకూలత కార్యరూపంలో కనబడదు. చేతిలోకి ఎంత డబ్బు వస్తున్నా కుటుంబంలో చాలకుండా పోయేటంతటి ఖర్చులు సంభవిస్తవి. దైవ, పుణ్యకార్యాలు తలపెట్టితే వాటికి తప్పని సరి ఆటంకాలు వచ్చిపడుతుంది. కుటుంబంలో స్త్రీల ద్వారా అశాంతి ఏర్పడుతుంది. వృత్తి, ఉద్యోగాలలో శ్రమకు, పేరుకు తగినంత డబ్బు సుఖము కనబడవు. 7, 8, 9 తేదీలలో ప్రయాణాలు, ధనాదాయం.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి. 147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు—14.

తారాబలం-చంద్రబలం

1958 వ 4 వ తేదీ ఆదివారంనుంచి మే 10 వ తేదీ శనివారంవరకు

మధుర మునిసిపల్ ఎన్నికలలో
మద్రాసు సోదరీమణులచే
(శ్రీ పి. శ. శీనివాస శాస్త్రుల్లు
కళ—కళా—మాల)
4—5—58 రా. 7 గం.లకు
భరతనాట్య ప్రదర్శనము

R.S.
DAYAL INK
దయాల్ ఇంక్
BEST FOR ALL PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA

HEWLETT'S
MIXTURE
4 ఔ. అండ్ 10 ఔ. సీసాలలో
వల్లమందుతో కానీ లేకుండా కానీ
అజీర్తి
పేగులలోని
జబ్బులు
నివారణకు
భోజనానంతరం
ఒక మోతాదు
తీసుకుంటే జీర్ణకోశానికి దోహదం ఇస్తుంది.
సి. జే. హ్యూలెట్ అండ్ సన్
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
మద్రాసు—3.

బాష్పిమహాషాడ
చర్మవ్యాధులకు
చికిత్సగ్యారంటీ.
కేటలాగు,సలహాఉచితం
జి.వి.రెడ్డి & కో
గోపాలపురం తూర్గోజిల్లా రిజిస్టర్డ్

నగరాభివృద్ధికి బృహత్ప్రణాళిక

ప్రధాని నెహ్రూ సూచన

న్యూ ఢిల్లీ, మే 2 - రేపోలోని ప్రతి నగరం ఇరవై సంవత్సరాలకు పిమ్మట ఏ విధంగా అభివృద్ధి చెయ్యబడుటలో సూచించినదగు బృహత్తర ప్రణాళికలు ఆయారు రాష్ట్రాలవి ఆమోదానికి గురించి ప్రధాని పండిట్ నెహ్రూ నేడు రాష్ట్రపక్కాణించారు.

పాత ఢిల్లీ మున్సిపల్ టౌన్ హాలులో ఢిల్లీ కొత్త కార్పొరేషన్ ఇన్ఆగురేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆధునిక నగర నిర్మాణ విధానం క్రిస్మస్ నాటిదే అయినప్పటికీ, ఢిల్లీ, బెనారెస్‌వంటి ప్రాచీన నగరాల వైశిష్ట్యానికి భంగం కలగకుండా చూడాలని ఆయన అన్నారు. ఢిల్లీలో ఇరుకుగా వున్న రోడ్డు ప్రక్కన బ్రహ్మాండమైన కట్టడాల నిర్మాణం పెరిగితే కాదని, 300 గజాల వెడల్పుగల మహాస్కా నగరం రోడ్లకు, ఢిల్లీలోని యిరుకు వీధులను పోల్చి చూస్తే, ఢిల్లీలో జనం, బళ్లు రాకపోకలు ఏ విధంగా కొనసాగుతలో తాను ఊహించుకోలేకుండా వున్నానని ఆయన అన్నాడు.

మొత్తం మీద దేశానికి నగర నిర్మాణ విధానాలను సూచించగల జట్టును ఏర్పాటు చెయ్యడం యుక్తమనీ, దీనివల్ల ఎప్పుడు ఎక్కడ ఆవసరమైనా వీరు ఒక పథకాన్ని రూపొందించి యిస్తూ వుండవచ్చునని, యీ విషయంలో విదేశీ నిపుణుల సహాయం పొందాలంటే వారికి ఇండియా పరిస్థితి తెలియక పోవడం ఒక చిక్కు అనీ పండిట్ నెహ్రూ పేర్కొన్నారు.

ఢిల్లీ కార్పొరేషన్ ఆజమాయిషీ క్రింద 300 గ్రామాలను చేర్చడాన్ని హర్షిస్తూ అది నగర గ్రామీణ ప్రజల మధ్య సన్నిహితసహకారానికి దారితీయగలదనే తాను ఆశిస్తున్నానని ఆయన పక్కాణించారు.

బీహార్ అసెంబ్లీ సోమవారంనాడు వ్యవసాయ శాఖ డిమాండ్‌ను ఆమోదించింది.

రూపవాణి

భారతీయ చిత్రాలకు ఇండొనీసియాలో గిరాకీ

—శ్రీ గోపాల్‌దాస్ సొలానీ అభిభాషణ

భారతీయ చిత్రాలు ముఖ్యంగా జానపద చిత్రాలు, కాస్ట్యూమ్ చిత్రాలు ఇండొనీసియాలో ఎక్కువ జనాదరణ పొందుతున్నవని అక్కడి ఫిలిం నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శ్రీ గోపాల్‌దాస్ హెచ్. సొలానీ అన్నారు.

వ్యాపారం నిమిత్తం ఇండొనీసియానుంచి వచ్చిన ఒక పక్షం రోజులుగా బొంబాయిలో వుంటున్న శ్రీ గోపాల్‌దాస్ సొలానీ 'ఆంధ్రప్రభ'బొంబాయి కార్యాలయం ప్రతినిధితో ఇంటర్వ్యూ జరుపుతూ 1956 నుంచి ఇండొనీసియాలో దిగుమతిదారులు సంవత్సరానికి రెండు చిత్రాలను మించి దిగుమతి చేసుకోరాదనే నిర్బంధం ప్రవేశపెట్టబడిందన్నారు.

ఆయన ఈ విషయాన్ని ఇంకా ఇలా వివరించారు:

''ఇండొనీసియాలో ఫిల్ముల దిగుమతి చేసుకొనేవారు 24 మంది వున్నారు. అంటే సుమారుగా సాలుకు 50 భారతీయ చలన చిత్రాలు ఇండొనీసియాలో ప్రదర్శించబడతాయి. ఇది వరలో ఈ నిర్బంధంలేదు. కనుక ఎన్ని చిత్రాలైనా లెక్కలేకుండా దిగుమతి చేసుకొనబడుతూ వుండేవి.

''ఇండొనీసియన్ దిగుమతిదార్లు తరవుగా ఈ చిత్రాలను నేను ఎన్నుకొని కొనిపేస్తూ వుంటాను. వస్త్ర వ్యాపారం మాకు ముఖ్యమైనది. 1955 నుంచి ఫిల్ము రంగంలో ప్రవేశించాను. డిస్ట్రిబ్యూషన్ వ్యాపారంతోపాటు ఫిలిం నిర్మాణం కూడా ప్రారంభించాను. మరో ఇండొనీసియన్ సంస్థతో కలిసి 'డిజాంజ్జీ' (నా వాగ్దానం) అనే చిత్రం నిర్మించాను. భారతీయ టెక్నీషియనుల సహకారంతో మేము యిప్పటికి నాలుగు చిత్రాలు నిర్మించాము.

''ఇండొనీసియాకు ఎక్కువగా దిగుమతి అయ్యేది అమెరికన్ చిత్రాలు. అమెరికన్ చిత్రాలు సాలుకు 200 దిగుమతి అవుతాయి. పాకిస్తాన్ నుంచి పది, నులయానుంచి ఏడు చిత్రాలు వస్తాయి. ఇంచుమించుగా అన్ని దేశాల చిత్రాలు ఇండొనీసియాలో ప్రదర్శించబడతాయి. కాని నేనుగు ముఖ్యంగా ఇండియానుంచే చిత్రాలు తెప్పించుకొంటాము. పాకిస్తాన్ చిత్రాలన్నా, జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీలనుంచి వచ్చే చిత్రాలన్నా కూడా ఇండొనీసియన్ ప్రజలు మోజుతో చూస్తారు. విదేశ చిత్రాలలో ముఖ్యంగా ఇటాలియన్ చిత్రాలకు మంచి గిరాకీ వుంది.

''భారతీయ చిత్రాలను యింత రేటు అని నిర్ణయించుకొని కొనివేసుకొంటాము. ఒక్కొక్క చిత్రం రెండు ప్రింట్లుకంటె ఎక్కువ కావడానికి వీలులేదు. ఇండొనీసియన్ భాషలో వీటికి సబ్ టైటిల్స్ చేర్చి అప్పుడు విడుదల చేస్తాము. ఏ దేశం చిత్రమైనా ఇండొనీసియన్ భాషలో సబ్ టైటిల్స్ లేకుండా విడుదల చెయ్యడానికి వీలులేదు. డబ్బింగు కూడా అనుమతించబడదు.

''ఇండొనీసియాలో మొత్తం 700 సినిమా థియేటర్లున్నాయి. అక్కడ సాలుకు 60 చిత్రాలు నిర్మించబడతాయి. భారతీయ చిత్రం సగటున రెండు వారాలు ప్రదర్శించబడుతుంది. అయితే దిల్—ఎ—నాదన్' చిత్ర ప్రదర్శన ఆరువారాలు కొనసాగింది.

''ఇండియానుంచి హిందీ చిత్రాలు మాత్రమే దిగుమతి చేసుకొంటాము. తమిళంలో నిర్మించబడిన ఒక్క 'ఆలిబాబా 40 దొంగలు' మాత్రం అక్కడ ప్రదర్శించబడింది.

(శ్రీ గోపాలదాస్ సంవత్సరానికి రెండుసార్లు వచ్చి ఒక్కొక్కసారి పన్నెండేసి చిత్రాలు ఎన్నుకొని కొనిపేస్తూ వుంటారు. ఈయన భారతీయుడు. పన్నెండు సంవత్సరాల క్రితం ఇండొనీసియాకు వెళ్లిపోయి అక్కడ స్థిరపడి బట్టల వ్యాపారంతోపాటు ఫిల్ము వ్యాపారం కొనసాగిస్తున్నారు. ('స్క్రీన్' నుంచి)

విమాన ప్రయాణాల నిషేధం క్లాజు

న్యూయార్క్, ఏప్రిల్ 30—హాలీవుడ్ నిర్మాతలు తమ నటీనటులతోను, దర్శకులతోను వ్రాసుకునే కంట్రాక్టులలో విమాన ప్రయాణాల నిషేధం క్లాజు ప్రవేశపెడుతున్నారు.

ఇటీవల ఎలిజబెత్ టేలర్ తన భర్త మైక్ టాడ్‌తో ప్రయాణానికి సిద్ధపడి, జబులు చెయ్యడంవల్ల ప్రయాణం మానుకోకపోయి వుంటే ఆమెకూడా భర్తతోపాటు విమాన ప్రమాదంలో మరణించి వుండేది.

నటి కెరోల్ బ్రాన్ 'ఆంటీ మామా' చిత్రంలో నటిస్తూ విమాన ప్రయాణం పెట్టుకొని, నిర్మాతలు ఆ క్లాజు చూపడంతో ప్రయాణం రద్దు చేసుకొంది.

హాలీవుడ్‌లో సమ్మె ప్రమాదం

న్యూయార్క్, ఏప్రిల్ 30—తమ చిత్రాలను టెలివిజన్‌లో ప్రదర్శిస్తున్న సందర్భంగా తమకు యిస్తున్న ప్రతిఫలాన్ని హెచ్చించాలని కోరుతూన్న హాలీవుడ్ డైరెక్టరులు, నటులు, రచయితలు సమ్మె చెయ్యడానికి యోచిస్తున్నారు. వీరి యూనియన్‌లు స్టుడియో యజమానులతో ఈ హెచ్చింపు విషయంలో పోరుతున్నారు.

సమ్మె జరిగి వీరంతా ఒక్కసారి నైదొలగే పక్షంలో ప్రస్తుతం నిర్మాణంలో వున్న 27 పీచర్ చిత్రాలకు, 48 టెలివిజన్ చిత్రాలకు యిబ్బంది కలుగుతుంది. (నాఫీ)

ఐ. ఎల్. టి. డి. ఉద్యోగులకు ఆంధ్రా యూనివర్శిటీ కలిగించిన సౌకర్యం

నిడుబ్రోలు, మే 1—ఐ. ఎల్. టి. డి. కంపెనీలో పనిచేస్తున్న సిబ్బందిని కూడా ప్రభుత్వ సిబ్బందిలోపాటు యూనివర్శిటీ పరీక్షలకు ప్రయివేటుగా కూర్చొనడానికి అనుమతి యివ్వాలని శ్రీ ప్రగడ కోటయ్యగారు చేసిన విజ్ఞప్తిపై అట్టి అనుమతి యివ్వడానికి ఆంధ్రా యూనివర్శిటీ తీర్మానించింది.

అయితే, ఐ. ఎల్. టి. డి. లో మూడు సంవత్సరాలుపర్యంత గలవారు మాత్రమే ప్రయివేటుగా యూనివర్శిటీ పరీక్షలకు కూర్చొనడానికి అర్హత వుంటుందని కూడా శ్రీ కోటయ్యగారికి యూనివర్శిటీ వారు వ్రాసిన లేఖలో పేర్కొనబడింది. (సు.వి.)

అంతర్జాతీయ జర్నలిస్టుల ఫెడరేషన్‌లో పాకిస్తాన్‌కు సభ్యత్వం లభించింది.

చిత్రజగతి

బొంబాయి ఆశోక్ పిక్చర్స్‌వారు ఆశోక్ కుమార్, కిశోర్, సుజాత, జబీన్ ముఖ్యగు వారితో తయారుచేసిన హిందీచిత్రం 'రాగిణి' విడుదల చెయ్యబడింది.

* * * *

బొంబాయి శ్రీకృష్ణ ఫిలిం స్‌వారు జయశ్రీ ప్రదీప్‌కుమార్, ఓంప్రకాష్‌లతో 'సయాంసార్' అనే హిందీచిత్రం నిర్మిస్తున్నారు.

కేంద్ర సంక్షేమ సంఘం న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న వివిధ వృత్తులలో శిక్షణ నిచ్చే కేంద్రంలో మధ్య తరగతి కుటుంబాలకు చెందిన స్త్రీలు ఎంబ్రాయిడరీలో శిక్షణ పొందుతూ వుండడం ఈ ఫొటోలో చూడవచ్చు

గెలుపు ఎవరిది? ★

చిత్రకథ

శ్రీ కనమలూరు విశ్వనాథం

చలవ పందెమేద చలవ చొక్కా తీసికొని, తలకు గళ్లరుమాలా కట్టి నడుట ఎర్ర నామం పెట్టుకొని మెరిసిపోతున్నాడు లక్ష్మయ్య. కొట్టాంలో కోడెద్దులను వగ్గాలతో పట్టుకొని బండికి కట్టాడు. కొమ్ములకు రంగులు, కుప్పెలు, మెడలో మువ్వల పట్టెడ. తెల్లని రంగుతో నూడ ముచ్చటగా వున్నవి ఎద్దుల జత. బండి సిద్ధంచేసి, జేబులో బీడీ తీసి అగ్గి పెట్టెకై వెతికాడు లక్ష్మయ్య. జేబులో లేనట్టుంది. ''ఏమే, నిన్నే! కాస్త నిప్పు పట్టకరా'' అని పిల్చాడు భార్యని. పసుపురంగు చీరకట్టి, మెడలో అడ్డిగపేట్టి, కొప్పునిండా పూలుపెట్టి చేతిలో కొరివికెట్టి తీసుకొని మహాలక్ష్మి వలె నవ్వుతూ వచ్చింది సావిత్రమ్మ. నిప్పుమీద బీడీ కాల్చుకుంటూ భార్యని చెప్పరాని ఆనందంతో చూస్తున్నాడు లక్ష్మయ్య. సావిత్రమ్మ కూడా భర్త తేజస్సును, వుత్సాహాన్ని అట్లాగే చూస్తూ నిలుచుకొనింది. ఇద్దరూ ఇలాగే ఒకరినొకరు చూసుకుంటూ వుండిపోయేవారేమో! బీడీ పొగ నోటిలో ఎక్కువై లక్ష్మయ్యకు దగ్గు వచ్చింది. తటాలున మామూలు స్థితిలోకి వచ్చారు. ''పూరికే బడాయిగా వెళ్లినట్టు కాదు మామో! ఈ పొద్దు పందెంలో గెల్చిరావాలి. ఓడిపోయి గనుక వచ్చావంటే ఏంచేస్తానో తెలుసా! ఎవరో ఒకామె యుద్ధంలో వోడిపోయి-వచ్చిన మొగుడికి పసుపు అందించి మంచం చాటుగా సాగమాడమని చెప్పిందంట. అట్లా జేస్తా తెలుసుకో'' అని భర్తను వుత్సాహపరిచింది సావిత్రమ్మ.

''చూస్తూవుండే మనతడుబాగా, మన కోడెలంటే ఏమనుకున్నావ్? సూర్యుడి గుర్రాలను వోడిస్తాయి, మరి ఈ వూళ్లో ఎద్దులొక్క లెక్కా ఏటికి? పొద్దుగూకేసరికి ఎర్రపిల్లు సిద్ధంగా వుంచు మాకు దిష్టితీయడానికి'' అని భార్యకు సమాధానమిస్తూ, ''పదండ్రా అబ్బాయిలూ'' అని కోడెలను అదలించి, దూసుకొనిపోయాడు కొండ కింద వెడదానానికి లక్ష్మయ్య.

పంటల కోతలు పూర్తయ్యి, గ్రామంలో అందరిండ్లలో ధాన్యం పుష్కలంగా వుంది. అందరి ముఖాల్లో వుత్సాహం, కాంతి బాగా ఎండిన నేలమీద చినుకులుబడి వచ్చిక బడినట్టుగా కన్పడుతూంది. లక్ష్మయ్యకు గూడా సంవత్సరం కష్టం ఫలించి ఇంట్లో పది బస్తాల ధాన్యం చేరింది. గ్రామంలో ఇందరి రెడ్ల మధ్య తనొక్కడే నాయుడు. అందుచేత మనిషి బలగం తక్కువ. పనిబాటల్లో తనకెప్పుడూ ఇక్కట్లే. రెడ్ల పనులు పూర్తయ్యాకగాని తనకు పలకరు పనివాళ్లు. అప్పటికే తన స్వభావం మంచిది గనుక, ఉన్నప్పుడు వుదారంగా అడిగిన వాళ్లకి లేదనడు కాబట్టి, తనకు పూర్తిగా కాదనలేరు పనివాళ్లు. అయినా తన సేద్యం అందరికీ వెనకే. స్వార్థానికి పెట్టిన పేరు రెడ్లది. సమయం వస్తే అయినవాళ్లు, కానివాళ్లు ఒకటై ఇతర కులాలవాళ్లమీదికి దండెత్తి, వారిని హింసిస్తారు, ఎంత అన్యాయానికైనా దిగబడి, తమకు అనుకూలంగా న్యాయం, అన్యాయాన్ని మార్చుకోగల సాహసపరులు. ఇలాంటి వాళ్లతో జీవితమంతా వేగవలసిన గతి పట్టింది లక్ష్మయ్య నాయుడికి. ఇంటి కడప దిగితే, ఇక రెడ్లతోనే కదా వ్యవహారం. వాళ్లకి లొంగివుంటేగాని వాళ్ల అత్యాచారాలు తప్పవు. మరి లక్ష్మయ్య నాయుడు ముక్కుకు సూటిగా మాట్లాడేవాడు. న్యాయమని తోచింది టెంకాయ చిద్దలు కొట్టినట్టు ఖచ్చితంగా చెప్పుతాడు. ఒకరి వ్యవహారాల్లో తను ప్రవేశించడు. తనని అనవసరంగా కదిపి దబాయించాలని చూస్తే సహించడు, ఎవరైనాసరే ఎదిరిస్తాడు. తన కోడెలకున్న స్వభావమే లక్ష్మయ్యకు గూడా. ప్రేమతో దగ్గరికి వచ్చిన పిల్లలను గూడా ఏమనవు, కొంటెతనంగా తోక లాగి దెబ్బ కొట్టి బుస్సుమని ఎగబడి నాలుగు మూలలూ తరుముతాయి.

ఈ రోజు సంక్రాంతి పొయిన మూడవ రోజు. కొండ క్రింద వెడదానంలో వూళ్లో రైతులంతాచేరి ఎద్దులను బాగా అలంకరించి బండ్లకుగట్టి పోటీలు పెడ్తారు, కుర్రలందరు అప్పచ్చులు అవీ ఇవీ తింటూ బండ్లతోకూడా పరుగెత్తి గెలిచిన ఎద్దులని వూరంతా త్రిప్పుతారు. అప్పటి నుండి ఆ ఎద్ద జతకి వూళ్లో గొప్ప గౌరవం. ఎద్దుగల్ల రైతుకి గూడా గౌరవ మన్నమాట. ఈ పోటీలో పాల్గొందామా, మానేద్దామా అని లక్ష్మయ్య పురుయమంతా యోచించాడు. ''ఏడాది కొక్క పండగ. వూళ్లో తనం ఒక రైతుగా వుండి, వెంకన్న, భీమన్న వంటి నాజూకైన వోడెలను కలిగి పోటీలో పాల్గొనకుండా వుంటే ఏంబాగుంటుంది? ఈ సారు చోటు రెడ్లు తన్నేసుకుంటారు? ధైర్యంలేని పిరికివంద అని ఎగతాళి చేస్తారు గదా! అబ్బ, అంతకన్న చావడం మేలు——కానీ, మనసాటికి నీరుగా వెడదానికి వెళ్లాం. అందరితో కూడా మన బండిని కూడా పరిగెత్తిద్దాం. దేవుడు పెట్టినట్లవుతుంది. గెలిస్తేసరి, లేదా నీరుగా ఇంటికొచ్చేద్దాం'' అని తీర్మానించుకొన్నాడు లక్ష్మయ్య. భార్యతో మెల్లగా ఈ విషయం ప్రస్తావించాడు. ఆమె గూడా మొదట్లో నవిగింది. ''ఈ వూళ్లో ఎట్లున్నా రచ్చలోస్తాయే, మనకెందుకు మామ! మన్ను ఒంటిగాడు. ఈ మూకకు న్యాయం, అన్యాయం లేదు. నీకు కోపమొచ్చేట్టుగాచేసి నిన్ను రచ్చకీడుస్తారు. ఏమైనా, నాకు గిలిగా వుంది మామ. తర్వాత నీ ఇష్టం'' అనింది. మగవాళ్ల చిత్తవృత్తి వింతగా వుంటుంది. ఇంట్లో ఆడవాళ్లు తమ అసహాయతను, అసమర్థతను సూచిస్తూ అధైర్యపడిస్తే వెంటనే ఎక్కడలేని ధైర్యం, మొండి పట్టుదల వస్తుంది, అంతవరకు సందేహిస్తున్న అసాధారణ కార్యక్రమాన్ని గూడా నెరవేర్చవలెనని పట్టబడతారు. అట్లాగే భార్య మాటలు చెల్లుమని కొట్టినట్లయింది. ''ఏందే, నన్ను చేసేది? నేమా ఈ వూళ్లో ఒక రైతేగా! నేనేం ఈళ్ల ఇండ్లకాడ పడుకడానా ఈళ్లకు భయపడేదానికి. చూస్తా, ఈ పొద్దు తేలిపోవాలి—నేను వాళ్లకి లొంగేది, లేదని'' అని ఆవేశంతో కళ్లు ఎర్రజేసుకుంటూ లేచాడు. తెలివైంది సావిత్రమ్మ. వెంటనే కనిపెట్టింది రాసున్న అపాయతరం. శాంతంగా ఇలా అన్నది: ''నేను వూరికే అన్నాను మామా! నువ్వెందుకిట్లా కోపపడతా? గుటుక్కుగా పో, ఎడ్లబండి వదులు అందరితో కూడా. గెలిస్తేగాని గెలవకుం